PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 13-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 101 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## 'డిసెంబరు 3న అనుకోని ఘటనలు'.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!



2లో

## పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ



2లో

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ



2లో

## మెస్సీ కార్యక్రమానికి రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా: సీఎం రేవంత్



%హైదరాబాద్: 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ట్ర =వ఼఼ఎ%) తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. "ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచా" అని తెలిపారు.

ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.




# తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికలు.

# తొలివిడతలో

# కాంగ్రెస్ హవా

**90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా**

**అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు**

: స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడతపోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు.

వివరాలు 2 లో..

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మహేశ్‌గౌడ్



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.

2 లో

## ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ

### జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో వరించిన సర్పంచి పదవి



2 లో

## తెలంగాణలో బీసీ బిల్లుపై కేంద్రం స్పందించాలి: ఎంపీ చామల



దిల్లీ: తెలంగాణ ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. లోక్‌సభ జీరో అవర్‌లో.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. "తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం బీసీ బిల్లును ఆరు నెలల క్రితమే గవర్నర్ వద్దకు పంపినా.. ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదు. ఓబీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు.. వెంటనే జోక్యం చేసుకుని బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాలని కోరుతున్నా" అని ఎంపీ చామల తెలిపారు.

## భారత్‌తో రెండో టీ20.. దక్షిణాఫ్రికాదే విజయం



2 లో

# సంపాదకీయం

## తిరోగమిస్తున్న భారత ప్రజాస్వామ్యం

నీవు 'దేశ్, కాల్, పత్ర' గురించి మాట్లాడుతున్నావు కదూ అని నా మిత్రుడు, భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ విజయ్ మహాజన్ వ్యాఖ్యానించారు. అవును, దేశ్ (నియోజకవర్గ సరిహద్దులు), కాల్ (ఎన్నికల సమయం), పత్ర (ఓటర్ల జాబితా) మార్చడం గురించి నేను మథనపడుతున్నాను. మన ఎన్నికల వ్యవస్థలో సంభవించనున్న మూడు పెనుమార్పులను సూచిస్తున్న విషయాలవి. మహాజన్‌తో జరిగిన మాటామంతీతో డీ%–లిమిటేషన్ (2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన), వన్ నేషన్, వన్ టైమ్ (ఒక దేశం, ఒక ఎన్నిక (పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ), ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్– సర్) మధ్య పరస్పర సంబంధమూ, అది జాతీయ అధికార పక్షానికి సమకూర్చే శాశ్వత నిర్మాణాత్మక ప్రయోజనం గురించి నాకు మరింత మెరుగైన అవగాహన ఏర్పడ్డది.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మంగళవారం లోక్‌సభలో, బుధవారం రాజ్యసభలో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ జరిగింది. ఎన్నికల సంస్కరణ అనేది అందమైన భావన. అది గతించిన ఒక అమాయక కాలాన్ని గుర్తుచేస్తుంది. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికా రాన్ని అప్పగించిన నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లకు నచ్చజెప్పి, వారిని ఒప్పించడం సాధ్యమయ్యే నిష్కపటత్వం ఉన్న రోజులవి. అయితే యమునా నదిలో నాటికీ నేటికీ చాలా మురికినీరు ప్రవహించింది సుమా!

ఎన్నికల వ్యవస్థలో ఆవశ్యక మార్పుల విషయమై 'ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్' పద్ధతి (ఓటర్లు ఒకే అభ్యర్థికి ఓటు వేసే బహుళ ఓటింగ్ వ్యవస్థ. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు) నుంచి దామాషా ప్రాతినిధ్యానికి మారే విషయమై చర్చించాం. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ తర్జన భర్జనలు పడ్డాం. చివరకు ఇప్పుడు ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత కనీసంగానైనా ఉండేలా తీసుకోవల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాల గురించి తర్కిస్తున్నాం. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకుల విధానాల వల్ల ఎన్నికల వ్యవస్థలో సంభవిస్తోన్న వికృతాలను నిరోధించే విషయమై పార్లమెంటు చర్చించడం యుక్తంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను.

ఎన్నికలలో అక్రమాలు సంభవించడమనేది భారత్‌కే పరిమితమైన పరిణామం కాదు. ఎన్నికల నిర్వహణా నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్నది. ఇరవయో శతాబ్ది నియంతలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అయితే 21వ శతాబ్ది నిరంకుశ పాలకుల పరిస్థితి వేరు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపాల్సిన అవసరం వీరికి ఉన్నది. కనుకనే ఎన్నికలను పూర్తిగా రద్దు చేయలేకపోతున్నారు. అలా అని ఎన్నికలు నిర్వహించి తమ అధికారానికి ప్రమాదాన్ని కొనితెచ్చుకోలేరు. అందుకే రెండు కుయుక్తులకు పాల్పడుతున్నారు. ఒకటి– ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారుబీ రెండోది రాజకీయ పోటీని యథాతథంగా ఉంచుతూ ఎన్నికల నియమాలు పూర్తిగా పాలకులకే అన్ని విధాలా అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. సమకాలీన ప్రపంచంలో హంగేరీ, తుర్కియే, వెనిజువెలా, ఈక్వెడార్, బొలీవియా, కెన్యా, థాయిలాండ్, మయన్మార్ మొదలైన దేశాల తులనాత్మక రాజకీయాల పరిశోధకులు నిగ్గుదేల్చిన 'దుర్వినియోగ రాజ్యాంగవాదం' (అబ్యూసివ్ కాన్స్టిట్యూషనలిజమ్ – ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు, నిరంకుశ పాలనను నెలకొల్పేందుకు రాజ్యాంగ విధానాలను అనుసరించడం), 'నిరంకుశ చట్టబద్ధత' (ఆటోక్రాటిక్ లీగలిజం– అధికారాన్ని ఏకీకృతం చేసేందుకు, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు స్వస్తిచెప్పేందుకు చట్టపరమైన పద్ధతులను ఉపయోగించడం), 'ఎలెక్టోరల్ టిల్టింగ్' (ఓటింగ్ చట్టాలను మార్చడం, మీడియా కథనాలను నియంత్రించడం తదితర చర్యల ద్వారా వ్యవస్థలను నిజమైన ప్రజాస్వామ్యం కంటే పోటీ నిరంకుశత్వం వైపు కదిలించడం) మొదలైన అప్రజాస్వామిక పాలనా రీతులకు ఉదాహరణలుగా ఉన్నాయి. గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులు, అసమ పోటీ అవకాశాలను కల్పించేందుకు చట్టబద్ధమైన, పాలనా యంత్రాంగాలను ఉపయోగించుకుంటున్నారు. చట్టాలలోను, పాలనా సంస్థలలోను క్రమంగా తీసుకొచ్చిన మార్పులు భారత్‌లో పార్టీ– రాజ్య వ్యవస్థ ఏకీ భవనం (పార్టీ– స్టేట్ ఫ్యూజన్)ను ఎలా సృష్టించాయో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర ఆచార్యుడు తరునాభ్ ఖైతాన్ తన పరిశోధనా పత్రం 'కిల్లింగ్ ఎ కాన్స్టిట్యూషన్ విత్ ఎ థౌజండ్ కట్స్'లో చూపారు.

ఈ విశ్లేషణను దేశ్, కాల్, పత్రకు పొడిగిద్దాం. బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఉన్నత బాధ్యతల్లో ఉన్న పెద్ద మనిషి ఒకరు 2024 సార్వత్రక ఎన్నికల ఫలితాల ప్రత్యక్ష ప్రసారాలను వీక్షిస్తూ సహజంగానే కలవరపడి ఉంటారు. తమ పార్టీ బలహీనతలు మూడింటిని ఆయన గుర్తించి ఉంటారు. దేశ్– తూర్పు తీరస్థ రాష్ట్రాలలో బీజేపీని వ్యతిరేకించిన ప్రాంతాలు ఉన్నాయిబీ కాల్– ఎన్నికల సమయాలు ఏటా బీజేపీ ఆధిపత్యానికి పరీక్ష పెడుతున్నాయిబీ పత్ర– సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న కొన్ని వర్గాలు బీజేపీకి ఓటు వేసినప్పుడు కూడా ఆ పార్టీని విశ్వసించడం లేదు. ఈ బలహీనతలను అధిగమించేందుకు ఆయనకు ఒక ఆలోచన వచ్చి ఉంటుంది. అది– నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం–ఒక ఎన్నిక, ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణల కలయిక.నియోజకవర్గాల పునర్విభజన (డీ–లిమిటేషన్) బీజేపీకి రెండు ప్రయోజనాలను సమకూరుస్తుంది. 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో బీజేపీ ఓట్లు, సీట్ల పరంగా బలహీనంగా ఉన్న నియోజకవర్గాల సంఖ్యను తగ్గిస్తుంది. తద్వారా, ఆ పార్టీ తలపెట్టే రాజ్యాంగ సవరణలకు ప్రతికూలతనూ తగ్గిస్తుంది. బీజేపీ సాపేక్షంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలు (కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బెంగాల్, పంజాబ్) సీట్లను కోల్పోతాయి.

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మహేశ్‌గౌడ్

మొదటి పేజీ తరువాయి

ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం– అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

## భారత్‌తో రెండో టీ20.. దక్షిణాఫ్రికాదే విజయం

మొదటి పేజీ తరువాయి



కెప్టెన్, వైస్ కెప్టెన్ మరోసారి విఫలమైన వేళ.. దక్షిణాఫ్రికా చేతిలో టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. తొలి మ్యాచ్‌లో ఎదురైన ఘోర పరాజయం నుంచి సఫారీ జట్టు పుంజుకొని విజయం సాధించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లూ 1–1తో సమంగా నిలిచాయి. మూడో టీ20 మ్యాచ్ ఆదివారం ధర్మశాల వేదికగా జరగనుంది. ముల్లన్‌పుర్ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నాలుగు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (90) అదరగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనలో టీమ్‌ఇండియా 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినా.. ఆ పోరాటం సరిపోలేదు. జితేశ్ శర్మ (27), అక్షర్ పటేల్ (21), హార్దిక్ పాండ్య (20), అభిషేక్ శర్మ (17) మాత్రమే డబుల్ డిజిట్ స్కోరు చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా క్వింటన్ డికాక్ నిలిచాడు.

### ఆ ఇద్దరు మళ్లీ విఫలం

ప్రస్తుత సారథి సూర్యకుమార్ యాదవ్, డిప్యూటీ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరోసారి బ్యాటింగ్‌లో చేతులెత్తేశారు. ఏమాత్రం ప్రభావం చూపించలేదు. తొలి మ్యాచ్‌లో మాదిరిగానే గిల్ మళ్లీ నిరాశపరిచాడు. ఈసారి తొలి బంతికే డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఇక బ్యాటింగ్ ఆర్డర్ మారిన సూర్యకుమార్ (4) కూడా విఫలం కావడం అభిమానులను బాధించింది. వన్‌డౌన్‌లో వచ్చిన అక్షర్ పటేల్ అనుకున్నంత వేగంగా పరుగులు రాబట్టలేకపోయాడు. తిలక్ వర్మ, హార్దిక్, జితేశ్ కాస్త దూకుడుగా ఆడటంతో భారత్ కనీసం ఈ మాత్రం (162 రన్స్) స్కోరునైనా చేయగలిగింది. శివమ్ ఎనిమిదో బ్యాటర్‌గా వచ్చిన దూబె (1) ప్రభావం చూపించలేదు. దక్షిణాఫ్రికా బౌలర్లలో బార్ట్‌మన్ 4, ఎంగిడి 2, యాన్సెన్ 2, సిపామ్లా 2 వికెట్లు పడగొట్టారు.

### డికాక్ దూకుడు..

దక్షిణాఫ్రికా ఓపెనర్ డికాక్ ఈ మ్యాచ్‌లో మాత్రం భారత బౌలర్లకు పెద్దగా అవకాశాలు ఇవ్వలేదు. బుమ్రా (0/45), అర్ష్‌దీప్ (0/54) బౌలింగ్‌లో డికాక్ దూకుడుగా ఆడాడు. టాప్ పేసర్లకు కనీసం ఒక్క వికెట్ కూడా దక్కకపోవడం గమనార్హం. పవర్ ప్లేలో రీజా హెండ్రిక్స్ (8)ను ఔట్ చేసిన వరుణ్ చక్రవర్తి భారత్‌కు తొలి బ్రేక్ అందించాడు. కానీ, కెప్టెన్ మార్‌క్రమ్‌తో కలిసి డికాక్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 83 పరుగులు జోడించారు. సెంచరీకి చేరువగా వచ్చిన డికాక్ రనౌట్ రూపంలో ఔటయ్యాడు. మార్‌క్రమ్‌ను వరుణ్ ఔట్ చేయగా.. దేవాల్డ్ బ్రెవిస్ (14)ను అక్షర్ పెవిలియన్‌కు చేర్చారు. కానీ, ఆఖర్లో ఫెర్రీరా (30లి), డేవిడ్ మిల్లర్ (20లి) వేగంగా పరుగులు రాబట్టారు. దీంతో దక్షిణాఫ్రికా 200ం స్కోరు దాటేసింది. టీమ్‌ఇండియా బౌలర్లలో వరుణ్ 2, అక్షర్ పటేల్ ఒక వికెట్ తీశారు.

## తొలివిడతలో కాంగ్రెస్ హవా

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామాంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న కంగారుగా కనిపించారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు . ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని విమర్శించారు. ఎన్నికల సంస్కరణలపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆ ప్రసంగాన్ని ఉద్దేశించే గురువారం రాహుల్ మీడియాతో మాట్లాడారు.

"నిన్న అమిత్‌షాజీ ఆందోళనగా కనిపించారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకు కూడా నేరుగా సమాధానం చెప్పలేదు. అలాగే వేటికీ ఆధారం చూపించలేదు. మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలన్నింటిని పార్లమెంట్‌లో చర్చిద్దామని ఆయనకు సవాలు విసిరాను. కానీ ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదు" అని రాహుల్ అన్నారు. బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా 90 నిమిషాల పాటు మాట్లాడారు. విపక్షనేత రాహుల్‌గాంధీ చేస్తున్న ఆరోపణల్ని తోసిపుచ్చారు. ఓటు చోరీకి పాల్పడిన పార్టీ కాంగ్రెస్ అని, ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి కారణం నాయకత్వ లోపమేనని దుయ్యబట్టారు. చరిత్ర గురించి తాము మాట్లాడితే కాంగ్రెస్‌కి కోపం వచ్చేస్తుందని, చరిత్రే లేకుండా ఏ సమాజమైనా ఎలా ముందుకువెళ్తుందని ప్రశ్నించారు.

**రాహుల్ హిట్ అండ్ రన్ ఫార్ములా..**

పార్లమెంట్‌లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నప్పుడల్లా రాహుల్ బయటకు వెళ్లిపోతారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. రాహుల్ గాంధీ హిట్ అండ్ రన్ ఫార్ములాను అనుసరిస్తున్నారని, ఇదేనా ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యమంటే..? అని ప్రశ్నించారు. భవిష్యత్తులో అయినా ఆయన ఆ అలవాటును మానేస్తారని అనుకుంటున్నానని చెప్పారు.

## పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ

మొదటి పేజీ తరువాయి

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు నేటితో ముగిసింది.

తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది.

## 'డిసెంబరు 3న అనుకోని ఘటనలు'.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!

మొదటి పేజీ తరువాయి

ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు."డిసెంబర్ 3న ఊహించని వరుస ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇవి కాస్త పెద్దఎత్తున విమానాల రద్దుకు దారితీశాయి. వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఇది ఎంత బాధ కలిగించిందో తెలుసు. మమ్మల్ని క్షమించండి. మీ అంచనాలను అందుకోలేకపోయాం. జరిగిన దానికి చింతిస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటాం. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించింది" అని మెహతా తెలిపారు."గత వారం రోజులుగా ఇండిగో (%×అ౦ఱఅస్త్రశీ%)పై అనేక విమర్శలు వస్తున్నాయి. కొన్ని న్యాయంగా ఉన్నాయి.. మరికొన్ని లేవు. మా ప్రయాణికులకు, ప్రభుత్వానికి, భాగస్వామ్య పక్షాలకు, ఉద్యోగులకు సమాధానం చెప్పాల్సి ఉంది. ఏం తప్పు జరిగిందో ప్రతి కోణం నుంచి క్షుణ్ణంగా పరిశీలిస్తాం. దాని నుంచి పాఠాలు నేర్చుకుంటాం" అని చెప్పారు.

గత వారం నుంచి ఇండిగో కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. వేలాది విమానాలు రద్దయ్యాయి. బుధవారం సైతం 220 విమానాలు రద్దయ్యాయి. అయితే.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నట్లు సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు.. సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఎనిమిది మంది సభ్యులతో డీజీసీఏ ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. అదేవిధంగా సంస్థ సీఈవోను ఈ నెల 11న తమ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది.

## లక్కీడ్రాలో వరించిన సర్పంచి పదవి

మొదటి పేజీ తరువాయి



ఇచ్చోడ: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ధాబ–బి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో లక్కీ డ్రా ద్వారా విజేతను ప్రకటించారు. ధాబ–బి సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసిన నర్వాటే ఈశ్వర్, మానె రామేశ్వర్లకు చెరో 176 ఓట్లు వచ్చాయి. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావటంతో గ్రామంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. దీంతో ఎన్నికల అధికారులు లక్కీ డ్రా నిర్వహించగా.. నర్వాటే ఈశ్వర్ గెలుపొందారు.

ఉప సర్పంచి పదవికి లక్కీ డ్రా

మామడ: నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ ఉపసర్పంచి ఎన్నిక ఆసక్తికరంగా జరిగింది. అక్కడ 13 వార్డులు ఉండగా ఇద్దరు సభ్యులు ఉపసర్పంచి పదవికి పోటీపడ్డారు. సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి అనే వ్యక్తులు పోటీ పడగా ఇద్దరికి ఆరుగురు సభ్యుల చొప్పున మద్దతు లభించింది. మరో వార్డు సభ్యుడు తాను ఎవరి వైపు మొగ్గుచూపలేదు. దీంతో లక్కీ డ్రా నిర్వహించగా.. రాజారెడ్డి విజయం సాధించారు.

# రెండో విడత ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జిల్లాలో రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు అక్బర్పేట - భూంపల్లి , బెజ్జంకి , చిన్నకోడూరు, దుబ్బాక, మిరుదొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట , సిద్ధిపేట రూరల్ , సిద్దిపేట అర్బన్ , తోగుట మండలాల్లో 14 - 12- 2025న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడమైనది. 1. రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో 163 %దీచీూా% (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు. 2. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి , అనగా 12-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. 3. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. 4. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. 5. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి. 6. . బూత్ లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి. 7. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. 8. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 15 తేదీ ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. 9. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. 10. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ ( ఓటర్ కార్డు, ఆధార్ కార్డు ) మాత్రమే అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకెళ్లడానికి అనుమతి లేదు. 11. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్



కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు. 12. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి. 13. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరడమైనది.

# సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులదే హవా!

**- ప్రభుత్వంపై విశ్వాసానికి ఇదే నిదర్శనం.**
**- కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 70% స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం కాంగ్రెస్ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దంపట్టే ఈ ఫలితాలు ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్ కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజాపాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మా దేవుని శ్రీనివాస్ అన్నారు . సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి నినాదానికి ప్రజలు



పట్టం కట్టారని సర్పంచ్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘనవిజయం దీనికి ప్రత్యేక అని మహదేవుని శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్ కు మద్దతు తెలపడం గ్రామా పాలన వ్యవస్థలో నూతన దిశకు సాంకేతం అని ఆయన వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి, ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకమని మహాదేవుని శ్రీనివాస్ ధృవీకరించారు.

# రోడ్డు భద్రత కమిటీ సమావేశం

**- ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు**

మే కార్తి దినపత్రిక, డిసెంబర్ 12 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను ఇంచార్జి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను ఆర్ అండ్ బీ, ఎన్ హెచ్, పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు సంయుక్తంగా సర్వే చేయాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల వెంబడి ప్రమాదాల



నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డిపిఓ షరీఫుద్దీన్, ఈ ఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, పోలీసు ఎక్సైజ్ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

స్థానిక సంస్థల ఎన్నికల్లో దులిమిట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గునుకుల లీల జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటి ఇంటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గునుకుల లీల-జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక గ్రామంలో అనేకమందికి ప్రభుత్వ ఫలాలు అందేలాగా కృషి చేస్తాము, అదేవిధంగా భవిష్యత్తులో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇప్పిస్తాము మరియు



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల కరెంటు ఫ్రీ ,500 సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ,రైతు రుణమాఫీ ,రైతు భరోసా, విద్యార్థులకు ,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, సిసి రోడ్లుల నిర్మాణం,పాఠశాల అభివృద్ధి ,మహిళలకు వడ్డీ లేని రుణాలు ,ఇలా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు ,ఇంకా భవిష్యత్తులో కూడా దూలిమిట్ట గ్రామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న బాల రాజు నర్సా గౌడ్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12 ప్రతినిధి



బాలరాజు నర్సా గౌడ్ అనే నేను మన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మీ అమూల్య మైన ఓటును ఫుట్ బాల్ గుర్తుపైన వేసి మీ అందరి ఆశీర్వాదం అందించగలరని నా మనవి మూడు సంవత్సరాలుగా ఏ పని అయినా మన గ్రామానికి ఎన్నో సేవలు అందించాను ప్రతి క్షణం ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన అర్ధరాత్రి అపద వచ్చిందంటే మీ అన్నల అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు మీకు తోడుగా నిలిచిన ఇప్పుడు ప్రజా క్షేత్రంలో నాకు మీకు ఇంకా సేవ చేసే అవకాశం ఇవ్వండి కాబటి మీ అందరి ఆశీర్వాదం ఓటు రూపంలో వేసి నన్ను ఆశీర్వదించండి. మన గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిదుత. నేను కేవలం ప్రజా సేవకోసమే ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చాను గ్రామ అభివృద్ధి నా లక్ష్యం. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేదం మన గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిందం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

# గ్రామ అభివృద్ధి యే ప్రధాన లక్ష్యం

**- ఆకునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోతి దాసు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన కోతి దాసు సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నాడు..ఈ సందర్భంగా కోతి దాసు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ ప్రజలు అందరూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..

# అల్లూరి జిల్లాలో ఘోర విషాదం: ఘాట్‌రోడ్డులో బస్సు లోయలో పడిపోయి 15 మంది దుర్మరణం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12 ప్రతినిధి



అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ప్రాంతంలో విషాదం నెలకొంది. చింతూరు%-%మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తున్న ఒక ప్రైవేట్ పర్యాటక బస్సు నియంత్రణ కోల్పోయి లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో మొదటి సమాచార ప్రకారం 15 మంది అక్కడికక్కడే మృతిచెందగా, మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలానికి వెంటనే చింతూరు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, అంబులెన్స్ బృందాలు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. రోడ్డు వంకరలు, పొగమంచు, డ్రైవర్‌కు అకస్మాత్తుగా స్టీరింగ్‌పై నియంత్రణ కోల్పోవడం వంటి అంశాలు ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం లోతైన అడవి ప్రాంతం కావడంతో రక్షణ చర్యలు కష్టసాధ్యంగా మారాయి. పోలీసులు క్రేన్‌లు, వ్యాలీ రెస్క్యూ టీమ్స్ సహాయంతో మృతదేహాలను బయటకు తీస్తున్నారు. మరణించిన వారిలో పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

# గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మంద బాల్ రెడ్డి




మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12 ప్రతినిధి

మంద బాల్ రెడ్డి అనే నేను మన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మీ అమూల్య మైన ఓటును ఫుట్ బాల్ గుర్తుపైన వేసి మీ అందరి ఆశీర్వాదం అందించగలరని నా మనవి గత 20 సంవత్సరాలుగా ఏ పదవి లేకున్నా మన గ్రామానికి ఎన్నో సేవలు అందించాను ప్రతి క్షణం ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన అర్ధరాత్రి అపద వచ్చిన మీకు తోడుగా నిలిచిన ఇప్పుడు ప్రజా క్షేత్రంలో నాకు మీకు ఇంకా సేవ చేసే అవకాశం వచ్చింది కాబటి మీ అందరి ఆశీర్వాదం ఓటు రూపంలో వేసి నన్ను ఆశీర్వదించండి. మన గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిదుత. నేను కేవలం ప్రజా సేవకోసమే ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చాను గ్రామ అభివృద్ధి నా లక్ష్యం. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేదం మన గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిందం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

# వార్డ్ నెంబర్ కోసం బరిలో దిగిన భార్య భర్త..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవనపల్లి గ్రామంలో ఎన్నికల్లో బరిలో దిగిన భార్య భర్త భార్య మాలవత్ యశోద తొలిసారి వార్డ్ నెంబర్ కోసం ఆరోవాడుతోని పోటీ చేయడం జరుగుతుందని యశోద తెలిపారు భర్త ఎనిమిదో వార్డ్ తోని ఎన్నికల్లో ఒకే ఇంట్లో భార్య భర్తలు వార్డ్ నెంబర్ గా పోటీ చేయడం గ్రామంలో చర్చ విషయంగా మారింది మాలవత్ రమేష్ నన్ను గెలిపిస్తే గ్రామంలో గెలిచిన సర్పంచ్ తో కలిసి



గ్రామ అభివృద్ధి చేపడతానని గ్రామ ఓటర్లకు హామీ ఇచ్చారు.వార్డ్ నెంబర్ కి పోటీ చేస్తున్న ఎన్నికల పోటీకి దిగిన భార్యాభర్తలు మాలావత్ యశోద ఆరో వార్డు మాలవత రమేష్ 8 వార్డు గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే నా వార్డు అభివృద్ధికి నా అంతు సాయం చేస్తానని వాడు ఓటర్లకు హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏ టైం అయినా ప్రజల్లో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# తడి హిప్పర్గ యువ నాయకత్వానికి మద్దతు..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

కామారెడ్డి జిల్లా: మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో యువ అభ్యర్థి .అశ్విని సుదర్శన్ కంకర్నె. తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఆయన, కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువతను కలుస్తూ తమ అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. విజయం సాధించిన పక్షంలో గ్రామంలోని తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతానికి తక్షణ ప్రాధాన్యత ఇస్తానని అశ్విని హామీ ఇచ్చారు. తమకు కేటాయించిన ఉంగరము గుర్తు పై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అశ్వినికో వస్తున్న మద్దతు చూస్తుంటే, తడి హిప్పర్గలో అభివృద్ధి శకం ప్రారంభం కావడం ఖాయమని స్థానికులు చెబుతున్నారు.



# బాబా పూర్ గ్రామ సర్పంచ్ కీ పోటీ చేస్తున్న సూర్జిల్..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో ని బాబా పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మ సూర్జిల్ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఎన్నో పనులు చేపించిన ఇప్పుడు బాబా పూర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు బి.ఆర్.ఎస్. పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో ఉన్నారు బాబా పూర్ గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆశీర్వాదం గ్రామ సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే సాయంతో గ్రామాల్లో ఉన్న సమస్యలు తీర్చిదిద్దుతానని ప్రజలకి హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్య గటీర్ల సమస్య ఏ పని అయినా ఎమ్మెల్యే తో కలిసి గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బాబాపూర్ గ్రామ ప్రజలకు గత ఐదు సంవత్సరాలు అందుబాటులో ఉండి ఏ కుల భేద అనకుండా ప్రతి ఒక్కలు కలిసి నా అంతు సాయం చేసిన కాబట్టి నా గ్రామ ప్రజలకు ఇంకా సేవ చేయాలని భావించి గ్రామ సర్పంచ్ గా మీ ముందు వస్తున్నాను మీరు కత్తెర గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని నమ్మికం తోనే నేను సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నాను మీ యొక్క ఓటు నీతి నిజాయితీ తో పని చేసే వ్యక్తికి ఓటు వేస్తారని మీ ముందుకి వచ్చాను నేను మీ అభిమాని సేవకుడు మా సూర్జిల్ డిసెంబర్ 17 తారీకు నాడు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్న



# ఉత్తమ రైతు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డిని సన్మానించన సితార వెంకటేశ్వర్లు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల రాఘవేంద్ర హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి గారికి హైదరాబాదులో మాజీ ఉప రాష్టపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఆర్గానిక్ పంటలు పండించినందుకు గాను ఉత్తమ రైతు అవార్డు అందుకున్నందుకు పెబ్బేరు పట్టణానికి చెందిన సితార టైలర్ యజమాని,శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు గారు గురువారం రోజు శాలువా కప్పి తిరుమల దేవస్థానానికి చెందిన , నూతన సంవత్సర 2026 డైరిని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ "సేవ రత్న" అవార్డు ప్రధానం..!

- నర్సయ్య సార్ కు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రశంసలు..
- వయోవృద్ధుల సేవలో తరిస్తున్న మల్లుగారికి దక్కిన గౌరవం
- అనాధ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి.
- రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

అనాధ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని,సొంత ఇంటిలో 20 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా "మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమం" నెలకొల్పి నడిపిస్తూ అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానై సేవలు చేస్తూ ప్రస్తుతం 31 మంది అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వృద్ధాశ్రమం నిర్వహించడం చాలా ఆదర్శనీయమని నర్సయ్య గౌడ్ సేవలను రాష్ట్ర గవర్నర్ విశ్వదేవ్ వర్మ ప్రశంసించారు.గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో 9వ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మేషన్ డే సందర్భంగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు, జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా " సేవా రత్న" పురస్కారం ప్రధానం చేశారు. నర్సయ్య గౌడ్ సార్ విద్యార్థి జీవితం నుండి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని, తన జీవితాన్ని ఊపిరి పోసిన ఊరికే అంకితం చేసి గ్రామంలో దాదాపు 40ఏళ్లుగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, గత 20 ఏళు గా తన సొంత ఇంటిలో స్వచ్ఛందంగా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా "మా అనాధ వృద్ధాశ్రమం" నడుపుతూ ఎందరో అభాగ్యులను అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పించి స్వయంగా తానే సేవలందిస్తున్న సేవలకు గుర్తింపుగాతెలంగాణ ఆల్ సీనియర్




సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మషన్ డే సందర్భంగా. మల్లు గారి నర్సయ్య గౌడ్ సార్ కు" సేవా రత్న అవార్డు చే సత్కరించారు. ఈ జాతి సంపద అనాధ వృద్ధుల సదా సమాజంలో గౌరవంగా ఆనందంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే మానవ విలువలు పరిఢవిల్లుతాయని వృద్ధాప్యాన్ని గౌరవించాలి కానీ అవమానించకూడదని వయావృద్ధులను ఆదరించి అన్ని విధాలుగా అండగా ఉండి వారికి ఆనందాన్ని పంచాలని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్ అన్నారు. ఈ అవార్డు పొందడం మా వృద్ధుల పెద్దల ఆశీర్వాదంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి బి చంద్రకుమార్, ఉమెన్ చిల్డ్ర డెవలప్మెంట్, సీనియర్ సిటిజన్, గవర్నమెంట్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఐఏఎస్, మాజీ ఎమ్మెల్సీలు, సుధాకర్ రెడ్డి, కోదండరాం, ప్రభాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపరోమ్మెంట్ , సీనియర్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ డైరెక్టర్ బి శైలజ, ప్రొఫెసర్ మాసనా చెన్నప్ప, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి నరసింహారావు, జనరల్ సెక్రెటరీ పిఎస్ఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోటీ చేస్తున్న గ్రామ సర్పంచులకు వార్డ్ నెంబర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఎం పి డి ఓ..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

భీంగల్ మండల కేంద్రంలో గురువారంనాడు నూతన సర్పంచ్ వార్డ్ నెంబర్లు పోటీ చేస్తున్న నాయకులకు భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మెరీడియన్ ఫంక్షన్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు 27 గ్రామాల్లో పోటీ చేస్తున్న సర్పంచులు వార్డ్ మెంబర్లు ఈ సదస్సుకి హాజరయ్యారు ముఖ్యఅతిథిగా భీమ్గల్ సిఐ భీంగల్ తాసిల్దార్ పాల్గొనడం జరిగింది.నూతన సర్పంచులకు వార్డ్ మెంబర్లకు ఎంపీడీవో ఎన్నికల ఒక నిబంధనలు వివరించారు పోటీ చేస్తున్న సర్పంచ్ ఖర్చు వివరాలు ఒక సర్పంచ్ పోటీ చేస్తున్న ఒక్క లక్ష 50 వేల రూపాయల కంటే ఎక్కువ పెట్టరాదని



ఎన్నికల నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్ 30 వేల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు పెట్టరాదని ఈ సదస్సు ద్వారా పోటీ చేస్తున్న నాయకులకు వివరించారు ఎన్నికల్లో ఖర్చుపెట్టిన ఎన్నికల అధికారికి ఎన్నికలు అయిన తర్వాత ఖర్చు వివరాలు అప్పగించాలని పోటీ చేస్తున్న నాయకులకు కోరారు.ప్రచారం కోసం వాడుకునే వాహనాలకు ముందస్తు పర్మిషన్ కంపల్సరీ అని ప్రొద్దున 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రచారం నిర్వహించని తెలియజేశారు 15 తారీకు నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు ఎటువంటి ప్రచారం చేయరాదని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చెప్పారు.భీమ్గల్ సీఐ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ల్యాండ్ ఆర్డర్ కి సంబంధించిన ఏ ఒక్కడు తప్పు చేసిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎటువంటి ఘర్షణకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని భీంగల్ సిఐ చెప్పారు.మద్యం గాని డబ్బులు గానీ ఓటర్లకు పంచకూడదని ఒకవేళ తెలిస్తే కేసు పెడతామని హెచ్చరించారు గ్రామ నాయకులు ప్రజలు అధికారులని సహకరించాలని భీంగల్ సిఐ కోరడం జరిగింది.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాల కోసం

- తెలంగాణ రైల్వే జేఏసీ మరో ఉద్యమానికి శ్రీకారం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు కోల్పోయిన భూస్వాములు, వరంగల్ ఉమ్మడి జిల్లా, తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పోరాట కార్యక్రమాలను నిర్ణయించే దిశగా ఈ సమావేశం ఏర్పాటైంది. సమావేశంలో జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ "కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం మనం చేసిన పోరాటం ఫలించింది. కానీ ఇప్పుడు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం అత్యవసరం. మీడియా సూచనలతో ఒక ఏజెండా రూపొందించాం. మరో నాలుగు ఐదు రోజులలో మేధావులతో మరో సమావేశం నిర్వహించి ఉద్యమ కార్యక్రమాల తేదీలను ఖరారు చేస్తాం," అని తెలిపారు.

"ఉద్యోగాలు ఇవ్వకపోతే తీవ్ర పోరాటం" జేఏసీ హెచ్చరికజేఏసీ వైస్‌చైర్మన్ పాక వేదప్రకాశ్ మాట్లాడుతూ "కోచ్ ఫ్యాక్టరీ కోసం నిరాహార దీక్షలు చేసి అరెస్టులు కూడా ఎదుర్కొన్నాం. ఇప్పుడు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే తీవ్ర పోరాటం తప్పదు. ప్రజాప్రతినిధులను కూడా ప్రశ్నించాల్సి వస్తుంది," అని అన్నారు. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గుజ్జపు సుధాకర్ రావు, కె. సంగమయ్య మాట్లాడుతూ, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడానికి జేఏసీ ఏ నిర్ణయం తీసుకున్నా తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కోచ్ ఫ్యాక్టరీకి నామకరణ ప్రతిపాదన ఈనాడు రిపోర్టర్ డి. రవీందర్ మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీకి "శ్రీ శ్రీ శ్రీ శ్రీ తారామలింగేశ్వర రైల్వే కోచ్ ఫ్యాక్టరీ" అనే పేరు పెట్టాలని సూచించారు. మీడియా పూర్తి సహకారం కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షులు బి. రాజేందర్ మాట్లాడుతూ "స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే మరో ఉద్యమం తప్పదు. ప్రజా ప్రతినిధులకు కూడా ఈ అంశంపై అవగాహన కల్పించాలి. మీడియా మీతో కలిసి పనిచేస్తుంది," అని తెలిపారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రవీందర్ మాట్లాడుతూ "గతంలో కోచ్



ఫ్యాక్టరీ కోసం జరిగిన ఉద్యమానికి మీడియా రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి కూడా పూర్తి సహకారం అందిస్తాం," అని చెప్పారు. 45 ఏళ్ల పోరాటం తీరనున్న రోజు దగ్గరలోనే ప్రొఫెసర్ వెంకటనారాయణ కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ "కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొత్తది కాదు. ఇది 45 ఏళ్ల నిరంతర డిమాండ్. గతంలో ప్రారంభమైన ఈ ప్రయాణం ఇప్పుడు నిజం అవుతోంది. కానీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో ప్రభుత్వం స్పష్టత చూపడం లేదు. కాబట్టి మరో ఉద్యమంతో ఒత్తిడి తీసుకురావాలి," అని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వారు పత్రిక మీడియా ప్రతినిధులు సాక్షి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, మహా టీవీ, బిగ్ టీవీ, ఎస్6 టీవీ, టుడే ఫ్రీడమ్, టీజీ పవర్, ప్రజాతంత్ర, టి ముచ్చట్లు తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేందర్, పాక వేదప్రకాశ్, గుజ్జపు సుధాకర్ రావు, కె. సంగమయ్య తదితరులు. భూ నిర్వాసితులు అయోధ్యపురం, ఇలాసాగారం గ్రామాలకు చెందిన భూస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేవులపల్లి రాఘవేందర్

# అభివృద్ధి అంటే కేస్లీ- కేస్లీ అంటే అభివృద్ధి

**- ఓటేద్దాం గెలిపిద్దాం అభివృద్ధి చేసుకుందాం**
**- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి**
**- ఎంపీపీగా సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కేస్లీ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

చుంచుపల్లి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీలో రెండవ విడత ఎన్నికల ప్రచారం రసవత్తంగా కొనసాగుతున్నాయి 2 వ విడత ఎన్నికల ప్రచారం. రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి బానోతు కేస్లీ గురువారం రుద్రంపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిని భానోత్ కేసరి మాట్లాడుతూ గతంలో మండల ఎంపీపీగా రుద్రంపూర్ సర్పంచ్ గా ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని రుద్రంపూర్ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరిన సర్పంచ్ అభ్యర్థి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సర్వీసులు రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా రేషన్ కార్డులు ఇల్లు లేని వారికి సొంత ఇంటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలన్నీ అందుతాయని తెలియజేశారు ఈ ప్రచార కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకులు వీరబాబు ఆకునూరిసుప్రియ. ఆకునూరి కనకరాజు. నిమ్మల రాజయ్య. నిమ్మల సాగర్. గుమ్మడి. శ్రీనివాస్ డేవిడ్ కొంకటి సత్తి బాచి మట్టపర్తి రమేష్ మాజీ ఉపసర్పంచ్ షాహిన్ మాజీ ఎంపీటీసీ పరమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ యూత్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు అధికార పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు

## "అలా వచ్చారు"ఇలా వెళ్ళారు.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, పనిచేయవలసిన డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి గ్రామాలను సందర్శించకుండా డి ఎం హెచ్ ఓ ఆఫీస్ కొత్తగూడెం నందు పనిచేయటం వలన గ్రామాలలో అతని ద్వారా అందవలసిన వైద్య సేవలు కుంటుపడుతూ ఉన్నాయి. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లెప్రసీ మరియు ఎయిడ్స్ విధులు నిర్వహించవలసి ఉండగా డిఎంహెచ్ఓ ఆఫీస్ కొత్తగూడెం లో విధులు నిర్వహించడం గమనార్హం. వినాయకపురం అశ్వరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నేషనల్ హైవే పైన ఉండటం నిత్యం ఎయిడ్స్ పైన అవగాహన కల్పించవలసి ఉండగా అవన్నీ వదిలేసి తనకున్న పలుకుబడితోని జిల్లా కేంద్రంలోని ఆఫీసుకు డిప్యూటేషన్ వేయించుకోవడం అత్యంత బాధాకరం తక్షణమే అతనిని వెనకకు పంపించి ఎయిడ్స్ మరియు లెప్రసీ వ్యాధిగ్రస్తులకు వైద్యం అందే విధంగా అధికారులు స్పందించాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాల ప్రజలు మరియు అశ్వరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో గల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు

## పల్లెల్లో రెండేళ్లుగా పాలన పడకేసింది

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం పరకాల రూరల్ మండల్ మల్లక్కపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తిక్క స్వరూప మరియు వార్డ్ మెంబర్లు దుముల నగేష్ రాస మల్ల నవీన్ కుమార్ గెలుపు కొరకు నిర్వహించిన ఇంటింటికి విస్తృత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని అందుకే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ తిక్క స్వరూప ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాయని ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని పింఛన్లను నిలిపివేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు.

## లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



దోమకొండ మండలం లోని పంచాయితి రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఎన్ సి సి టీమ్, పోలింగ్ సిబ్బంది, మెడికల్ క్యాంప్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

## ఊరంటే ప్రాణం మీ ఆశీర్వాదమే నా విజయం

**- రాయపర్తి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజా జగత్ ప్రకాశ్**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



గ్రామస్థులకు చేరువగా, పాదయాత్రలతో, ఇంటింటికీ సందడి చేస్తూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజా జగత్ ప్రకాశ్ విశేష ప్రచారం కొనసాగిస్తున్నారు. "ఊరంటే నాకు ప్రాణం%ొ% మీ ఆశీర్వాదమే నా విజయం" అంటూ గ్రామ ప్రజలను కోరుతున్న జగత్ ప్రకాశ్, చిన్ననాటి నుంచి తనను పెంచిన గ్రామానికి సేవ చేయడమే తన దైవకర్తవ్యమని వెల్లడించారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహనతోనే పోటీ చేస్తున్నానని తెలిపారు. "బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే గ్రామం మొత్తం కష్టసుఖాల్లో మీ కోసం 24 గంటలు అందుబాటులో ఉంటాను. అభివృద్ధి పనులను ఆపకుండా ముందుకు తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు. గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలన్నీ చేరేలా కృషి చేస్తానని రాజా జగత్ ప్రకాశ్ తెలిపారు. గ్రామ ప్రజల ఆశీస్సులతోనే విజయం సాధిస్తానని, ప్రతి ఓటు గ్రామ భవిష్యత్తును మార్చే ఓటేనని గుర్తుచేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని, బ్యాట్ గుర్తుకు అభిమానం చూపిస్తూ మద్దతు తెలియజేశారు.

## గుమ్మడి కృష్ణవేణి బిఆర్ఎస్ గెలుపు

**- తాళ్ల గొమ్మూరు లో బిఆర్ఎస్ ఘనవిజయం**
**- అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12




బూర్గంపాడు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్ల గోమ్మూరు గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదటి విడత ఎన్నికల్లో 393 మెజార్టీతో ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించిన నా గ్రామ పంచాయతీ ప్రజలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి. బిఆర్ఎస్ పార్టీ ఆనాడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నన్ను గెలిపించాయని తాళ్ల గొమ్మూరు గ్రామపంచాయతీలో నేను చేసిన కార్యక్రమాలే నా విజయానికి కారణమయ్యాయని వారన్నారు. సర్పంచిగా నాకు బిఆర్ఎస్ పార్టీ నుండి అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి.బూర్గంపాడు నాయకులకు పంచాయతీ నాయకులకు పెద్దలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన కృష్ణవేణి. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి.

## సర్పంచులుగా మన అధికార పార్టీ వల్లనే గెలిపియండి అంటున్న... మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, ఓగులాపూర్, వల్లంపట్ల, వెల్జీపూర్, గొల్లపల్లి, వెంకట్రావుపల్లి, సోమారంపేట, రేపాక గ్రామాల్లో సర్పంచు అభ్యర్థులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అధికార పార్టీ వాళ్లనే సర్పంచులుగా గెలిపిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యతనిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకోలేదని, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పంచాయతీల బలోపేతానికి చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటిని అమలు చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచు అభ్యర్థులు జేరిపోతుల పద్మ-పరశురామ్(పొత్తూరు),యాస శైలజ తిరుపతి (కందికట్కూర్), ముక్కిస వసంత-కేశవరెడ్డి(ఓబుళాపురం), నాయిని నవీన్ కుమార్ (వెల్జీపూర్), కడగండ్ల శిరీష-తిరుపతి (గొల్లపల్లి), చల్లా నవీన్ రెడ్డి (వెంకట్రావుపల్లె), కేతిరెడ్డి భారతమ్మ లక్ష్మారెడ్డి (సోమారంపేట), కాత మల్లేశం (రేపాక), ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఇరుమల్ల నర్సయ్య, కొరిమె శ్రీనివాస్, ఎడ్ల సుగుణాకర్ రెడ్డి, తిరుపతి, కనక రాజు, దయాసాగర్,మల్లయ్య,శంకర్, పార్టీ నాయకులు అలువాల కోటి, ఎలగందుల ప్రసాద్, ఆకుల వెంకన్న,తీగల భాగ్యలక్ష్మి, బిగుల విజయ్. జంగిటి. కొమురయ్య. న్యాత బాబు. తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ కోదండరామాలయంలో అయ్యప్ప పవిత్ర ఇరుముడి మహోత్సవం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



నందిగామ పట్టణంలో శ్రీ కోదండ రామాలయంలో అయ్యప్ప స్వామి పవిత్ర ఇరుముడి మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ మహంకాళి వెంకటేశ్వరరావు (వెంకన్న గురు స్వామి) బృందం శ్రీ ఏచూరి రామకృష్ణ (రాము స్వామి)ల ఆధ్వర్యంలో జరగిన ఇరుముడి కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ కె. పద్మనాభన్ నంబూద్రి (పప్పా గురు స్వామి) వారు వేదోచ్ఛరణ అయ్యప్ప శరణుఘోషల మధ్య నిర్వహించారు ఆలయ ప్రాంగణంలో స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలసి స్వామి వారిని దర్శించుకొని ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు

## శిశుమందిర్‌లో జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఆటల పోటీలు శనివారం స్థానిక కరీంనగర్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. విద్యాపీఠం తెలంగాణ ప్రాంత పాలకమండలి సభ్యులు ఎలగందుల సత్యనారాయణ పోటీలకు ప్రారంభం పలికారు.కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్, ఖోఖో, వాలీబాల్, పరుగుపందేలు, లాంగ్‌జంప్, హైజంప్, డిస్క్, షాట్‌పుట్ తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులను జోనల్ స్థాయిలో పాల్గొనేలా సూచించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.విజేతలకు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు వేసిన మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ కుటుంబం



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ గారు సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేశారు.తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటు వేయడం జరిగింది

## కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు సాధించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పండుగ వాతావరణం ఏర్పడింది కామారెడ్డి నియోజకవర్గం లో 75 శాతం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కార్యాలయం ఎదుట భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక



నాయకులు చేరుకున్నారు. డప్పుల. వాయిద్యాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఊపుతూ "కాంగ్రెస్ జిందాబాద్ షబ్బీర్ అలీ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.

రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,షబ్బీర్ అలీ నాయకత్వం లో క్రమశిక్షణతో కూడిన కార్యకర్తల ప్రచారం, స్థానిక సమస్యలను పరిష్కరిస్తున్న ధోరణి పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకమైందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌పై మరోసారి నమ్మకం ఉంచడం ప్రజా పాలన తో తమకు మరింత బాధ్యతను ఇచ్చిందని అన్నారు.

ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్‌లు పంచుకుని విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీ మరింత బలపడే దిశగా ఇది మంచి సంకేతమని నేతలు అభిప్రాయపడ్డారు.

## బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి ప్రజలే బలం

**- మాజీ మేయర్ బిజెపి నేత యాదగిరి సునీల్ రావు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, గ్రామాల అభివృద్ధి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలు, కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని ప్రజలు అర్థం చేసుకుని బీజేపీ అభ్యర్థులకు స్పష్టమైన ఆశీర్వాదం ఇచ్చారని తెలిపారు. మొదటి విడతలో అధిక స్థానాలు గెలుచుకున్న బీజేపీ సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం, ఆయన గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న కృతనిశ్చయమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించడంలో కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రెండో, మూడో విడతల్లో కూడా ఇదే ఉత్సాహంతో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి బాట పట్టించాలని యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు.

## ఫుట్బాల్ గుర్తుకు ఓటెయ్యండి. గ్రామ అభివృద్ధి కొరకు భాగస్వామ్యకండి.. మల్లు గారి పద్మ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి అంటూ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల కోసం పోరాటమే నా శ్వాస అభివృద్ధి నా ధ్యేయం అంటూ ప్రచారం నిర్వహించారు, పద్మ మాట్లాడుతూ బిగంభీరావుపేట పట్టణ అభివృద్ధి నా ధ్యేయంగా నా శ్వాసగా పట్టణ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి నిలబడతానని అభివృద్ధి కొరకు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ప్రజలు నాపై పెట్టే విశ్వాసమే నా బలం అని కోరారు ప్రజలు నన్ను ఆదరించి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# ప్రచారం లో హెూరేతిస్తున్న స్వతంత్ర అభ్యర్థి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

వినూత్న ప్రచారానికి నాంది పలికిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు.మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ గ్రామం పంచాయితీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస రావు అధికార పార్టీ లను అభ్యర్థుల లను హడలెత్తిస్తున్నారు. ఈ నెల 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా అతన్ని సర్పంచ్ అభ్యర్థి గ గెలిపిస్తే సొంత నిధులతో 12 హామీల మెనఫెస్టో ని 100 రూపాయల బాండ్ పేపర్ పైన రాసి గ్రామం లో ఇంటి ఇంటికి ప్రచారం చేయడం తో పాటుగా 1500 మంది ప్రజల సమక్షంలో 12 హామీల ను వివరించండం జరిగింది. ఈ హామీలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా పెట్టి శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో మహిళ ఓటర్ల విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తుంది. అలానే గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును



పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపియటంతో ఓటర్ల కొండపల్లి శ్రీనివాస రావు వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత 2 వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు..

**- జిల్లాలో 79.40 శాతం పోలింగ్**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

2 వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు.గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియ ను పరిశీలించిన అనంతరం పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 మొదటి విడతలో కామారెడ్డి జిల్లాలోని 10 మండలాలైన బిక్నూర్, బీబీపేట్, దోమకొండ, కామారెడ్డి , మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివ నగర్, తాడ్వాయి మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగింది.మొత్తం ఓటర్లు.242913 పురుషులు 115535 స్త్రీలు.127375 ఇతరులు.3 ఇందులో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు మొత్తం.192870 పురుషులు.88642 స్త్రీలు.104228 ఓవరల్ మొత్తం. 79.40 పురుషులు.76 72 స్త్రీలు. 81.83

## 10 టీవీ రిపోర్టర్ మాతంగి పుల్లారావు ను జర్నలిస్టులు పరామర్శించరు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



ఎన్టీఆర్ జిల్లా నందిగామ వీరుల పాడు మండలం లోని చట్టన్నవరం గ్రామం లో సీనియర్ జర్నలిస్టు నందిగామ నియోజకవర్గం10 టీవీ రిపోర్టర్ మాతంగి పుల్లారావు అనారోగ్యం కు గురై హైదరాబాద్ ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన సందర్భంగా పుల్లారావు నివాసానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని జర్నలిస్టులు వృత్తితోపాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు, దేవరకొండ శ్రీనివాసరావు కోరారు రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల హెల్త్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనిపించాలని తెలంగాణా రాష్ట్రం లాగా ఇతర రాష్ట్రాల్లో కూడా హెల్త్ కార్డు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అదే విధంగా సీనియర్ జర్నలిస్టు ప్రజాశక్తి విలేకరి లాల్ హమ్మద్ గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యంతో పాటు ఇతర బెనిఫిట్స్ కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కలసిన వారి లో సిపిఐ నాయకుడు మాదల వెంకటనారాయణ తో పాటు పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లోని మినీ సమావేశం..

కలెక్టరేట్ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా గురువారం మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



60నూతనంగా ఏర్పాటు చేసిన భార్గవ్ డిజిటల్ స్టూడియోను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

నందిగామ పట్టణం టిటిడి కళ్యాణమండపం సమీపంలో నూతనంగా కొలగాని కిషోర్ ఏర్పాటు చేసిన భార్గవ్ డిజిటల్ స్టూడియోను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు భార్గవ్ డిజిటల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు

## పట్ట పగాలే వెలుగుతున్న వీధి దీపాలు..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి, దీనితో గ్రామ పంచాయతీ పై అదనపు చార్జీల భారం పడుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు, ఇప్పటికైనా పగలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

## బెదిరింపులకు గురి చేస్తున్నా కాంగ్రెస్ నాయకులు




**- అమ్రాబాద్ మండలం, దోమలపెంట లో సంఘటన**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 12

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట (బ్రహ్మగిరి) లో స్థానిక ఎన్నికల ప్రచారం ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఅర్ఎస్ పార్టీ వార్డు సభ్యులకు వార్నింగ్ ఇచ్చారు అని అన్నారు వివరాలలోకి వెళ్తే 2014 లో వటవర్లపల్లి మరియు దోమలపెంట ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్న సమయంలో ఉప సర్పంచి గా ఉన్నా ప్రసాద్ తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన బిఅర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో కలిసి ప్రస్తుతం దోమలపెంట గ్రామ పంచాయతీ నుండి బిఅర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నా వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరు నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవాలని లేదంటే మీ ఇంట్లో ఇంట్లో ఉన్న వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు ( ఆసరా పెన్షన్ మరియు కల్యాణ లక్ష్మి లాంటివి ) మీకు రానివ్వకుండా చేస్తామని ఎందుకంటే మీరు గెలిచిన పైన ఉన్నది మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, మేము ఏమి అనుకుంటే అది జరుగుతుంది అని ప్రసాద్ ఉప సర్పంచ్ బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు దీని పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు

# 'త్రిబాణధారి బార్బరిక్' మూవీ రివ్యూ




## నటీనటులు:

సత్య రాజ్- వశిష్ఠ సింహా- ఉదయ భాను- సత్యం రాజేష్- క్రాంతి కిరణ్- సాంచీ రాయ్- మేఘన- వీటీవీ గణేష్-మొట్ట రాజేంద్రన్ తదితరులు

**సంగీతం:** ఇన్ఫ్యూజన్ బ్యాండ్

**ఛాయాగ్రహణం:** కుశేందర్ రెడ్డి

**నిర్మాత:** విజయ్ పాల్ రెడ్డి అడిదల

**రచన- దర్శకత్వం:** మోహన్ శ్రీవత్స

త్రిబాణధారి బార్బరిక్.. ఇలాంటి టైటిల్ తో సినిమా అంటే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి కలిగింది. సత్యరాజ్ ముఖ్య పాత్రలో మోహన్ శ్రీవత్స రూపొందించిన ఈ చిత్రం ట్రైలర్ తోనూ ఆకట్టుకుంది. మరి ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

శ్యామ్ కతు (సత్యరాజ్) ఓ సైకియాట్రిస్ట్. తన కొడుకు కోడలు చనిపోవడంతో మనవరాలు నిధి (మేఘన)ను ప్రేమగా పెంచుతూ ఆమెనే ప్రాణంగా జీవిస్తూ ఉంటాడు. ఒక రోజు స్కూలుకు వెళ్లిన నిధి ఎంత రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కంగారుపడి శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. తర్వాత పోలీస్ కానిస్టేబుల్ చంద్రం (సత్యం రాజేష్)తో కలిసి నిధిని వెతికే పనిలో పడతాడు శ్యామ్. మరోవైపు విదేశాలకు వెళ్లేందుకు డబ్బు అవసరమైన రామ్ (వశిష్ఠ సింహా).. వాకిలి పద్మ (ఉదయభాను) అనే లేడీ డాన్ అల్లుడైన దేవా (క్రాంతి కిరణ్)తో కలిసి చట్ట విరుద్ధమైన పనులు చేస్తుంటాడు. నిధి కనిపించకుండా పోవడంలో వీరి పాత్ర ఏంటి.. ఇంతకీ నిధికి ఏమైంది? తన కోసం శ్యామ్ ఏం చేశాడు? అసలు బార్బరీకుడికి ఈ కథకి సంబంధం ఏంటి.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

## విశ్లేషణ:

వర్తమానంలో జరిగే కథలకు.. చారిత్రక నేపథ్యంతో ముడిపెట్టడం.. డివైన్ ఎలిమెంట్ జోడించడం.. తద్వారా ప్రేక్షకులను కొత్త అనుభూతి పంచి బాక్సాఫీస్ సక్సెస్ అందుకోవడం.. ఇప్పుడు ట్రెండ్. కార్తికేయ-2.. కాంతార.. కల్కి.. ఇలా చాలా సినిమాలు ఈ ఫార్ములాతోనే ప్రేక్షకులను మెప్పించాయి. ఐతే ఈ ప్రయత్నం సహజంగా అనిపించాలి.. సింక్ కుదరాలి. అలా కాని పక్షంలో మొత్తం వంటకమే చెడిపోతుంది. 'త్రిబాణధారి బార్బరిక్'లో దర్శకుడు ఎంచుకున్న 'డివైన్' ఎలిమెంట్ ఆసక్తికరంగా అనిపిస్తుంది.. దాన్ని ప్రస్తుత కథకు లింక్ చేయడానికి అతను గట్టిగానే కష్టపడ్డాడు. కానీ 'సింక్' మాత్రం అంత బాగా కుదరలేదు. అందుకు కారణం డివైన్ ఎలిమెంట్ ను అనుకున్నంత ప్రభావవంతంగా తెరపై ప్రెజెంట్ చేయలేకపోవడమే. కానీ దర్శకుడు ఎంచుకున్న పాయింట్ బాగుంది. వాట్ నెక్స్ట్ అంటూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచగలిగాడు. కథలో సస్పెన్సును మెయింటైన్ చేయడంలో.. కొన్ని ట్విస్టుల వరకు 'త్రిబాణధారి బార్బరిక్' మెప్పిస్తుంది. రెండు గంటలు ఒక మోస్తరుగా టైంపాస్ చేయించడంలో 'త్రిబాణధారి బార్బరిక్' విజయవంతం అయింది.త్రిబాణధారి బార్బరిక్.. చాలా వింతగా అనిపించిన టైటిలిది. ఇలాంటి టైటిల్ పెట్టి ఏం సినిమా తీశారో అనే క్యూరియాసిటీ కలిగి ఉంటుంది ప్రేక్షకులకు. బార్బరిక్ అంటే ఘటోత్కచుడి కొడుకు. కేవలం మూడు బాణాలతో యుద్ధాన్ని పూర్తి చేసే సామర్థ్యం ఉండడం తన ప్రత్యేకత. ఈ పాయింటుకి.. ఈ సినిమాలో కథకు ఏం సంబంధం అన్నదే కీలకం. ఈ విషయంలో ప్రేక్షకుల అంచనాలను మ్యాచ్ చేసే స్థాయిలో రెంటినీ లింక్ చేయలేకపోయాడు దర్శకుడు. ఐడియా వినడానికి క్రేజీగా అనిపించినా.. అది తెరపై అంత ప్రభావవంతంగా అనిపించదు. అందువల్ల ఇంపాక్ట్ తగ్గింది. ఐతే బార్బరీకుడికి సంబంధించిన ఓవరాల్ స్టోరీ కొంచెం ఆసక్తి రేకెత్తించడమే కాక.. దీనికి వర్తమానంలో కథకు ఎలా లింక్ పెడతారనే ఆసక్తి సినిమాను ముందుకు నడిపిస్తుంది. చివరికి ఇది సగటు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్.. రివెంజ్ డ్రామాను మిక్స్ చేసిన సినిమాలా అనిపించినా.. వాట్ నెక్స్ట్ అనిపించేలా ప్రేక్షకులను కూర్చోబెట్టడంలో 'త్రిబాణధారి బార్బరిక్' కొంతమేర విజయవంతమైంది.సినిమాలో తాత- మనవరాలు ఎమోషన్ బాగానే వర్కవుట్ అయింది. కానీ చాలా సీన్లు నెమ్మదిగా నడుస్తాయి. చిన్న చిన్న లాజిక్స్ వదిలేశారు. కానీ తప్పిపోయిన నిధిని వెతకడంలో సస్పెన్స్ బాగానే మెయింటైన్ చేశారు. ఇంటర్వెల్ సమయానికి మంచి ట్విస్ట్ ఇచ్చి తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి రేకెత్తించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. పతాక సన్నివేశాల్లో వచ్చే ట్విస్టులు కూడా బాగున్నాయి. బార్బరీకుడికి సంబంధించి సన్నివేశాలు మాత్రం ఇంకా మెరుగ్గా ఉండాల్సిందనిపిస్తుంది. 2 గంటలకు కాస్త ఎక్కువ నిడివితో ఉండడం సినిమాకు ప్లస్. ప్రథమార్థంలో అనేక లేయర్లతో సాగే స్క్రీన్ ప్లే కొంచెం గజిబిజిగా అనిపిస్తుంది. కానీ కథలో సస్పెన్స్.. కొన్ని ట్విస్టులు.. బార్బరీకుడికి సంబంధించిన పాయింట్.. సినిమాలో చెప్పుకోదగ్గ సానుకూలాంశాలు. రొటీన్ థ్రిల్లర్ కథే అయినా ట్రీట్మెంట్ డిఫరెంట్ గా ఉండడం.. కొన్ని మలుపులు ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తాయి.

## నటీనటులు:

వేరియేషన్లు ఉన్న శ్యామ్ కతు పాత్రను సత్యరాజ్ బాగా చేశాడు. తాత పాత్రలో ఎమోషన్లను పండిస్తూనే.. మైథాలజీ టచ్ ఉన్న గెటప్ లోనూ ఆకట్టుకున్నాడు. ఆయన విగ్రహం అందుకు తోడ్పడింది. మనవరాలి పాత్రకు మేఘన బాగా సూట్ అయింది. వశిష్ఠ సింహా మరోసారి ఆకట్టుకున్నాడు. అతడికి జోడీగా నటించిన సాంచీ రాయ్ క్యూట్ గా కనిపించింది. కొన్ని సన్నివేశాల్లో నటన కూడా పర్వాలేదు. ఒకప్పటి యాంకర్ ఉదయభాను చాన్నాళ్ల తర్వాత ఈ చిత్రంతోనే వెండి తెరపై కనిపించింది. ఐతే లేడీ డాన్ క్యారెక్టర్లో తన నటన బాగున్నా.. ఆ పాత్రకు సూటయినా.. కథకు-ఆమె పాత్రకు పెద్దగా సంబంధం లేకపోవడం నిరాశ కలిగిస్తుంది. కానిస్టేబుల్ పాత్రలో సత్యం రాజేష్ చక్కగా నటించి మెప్పించాడు. క్రాంతి కిరణ్.. వీటీవీ గణేష్. మొట్ట రాజేంద్రన్.. కార్తికేయ దేవ్ వీళ్లంతా వారి వారి పాత్రల్లో పర్వాలేదనిపించారు.

## సాంకేతిక వర్గం:

త్రిబాణధారి బార్బరిక్ సాంకేతికంగా బాగానే అనిపిస్తుంది. కుశేందర్ రెడ్డి విజువల్స్ బాగున్నాయి. సినిమాలో చాలా వరకు రాత్రి.. వర్షంతో ముడిపడ్డ సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకు తగ్గట్టు విజువల్స్ బాగానే చూపించారు. ఇన్ఫ్యూజన్ బ్యాండ్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. పాటలు మాత్రం సోసోగా అనిపిస్తాయి. నిర్మాణ విలువలు ఓకే. రచయిత- దర్శకుడు మోహన్ శ్రీవత్స రొటీన్ క్రైమ్ కథను కొంచెం భిన్నంగా నరేట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ కథనంలో బిగి తగ్గింది. స్క్రీన్ ప్లే పరంగా కొంచెం కొత్తగా ట్రై చేశాడు కానీ.. కన్ఫ్యూజన్ లేకుండా కథను చెప్పలేకపోయాడు. ఈ విషయంలో ఇంకొంచెం కసరత్తు చెయ్యాల్సింది. దర్శకుడిగా శ్రీవత్స పనితనం ఓకే అనిపిస్తుంది.

**చివరగా: త్రిబాణధారి బార్బరిక్..**

**సగటు క్రైమ్ థ్రిల్లర్ కు డివైన్ టచ్**

**రేటింగ్- 2.5/5**



# చీర కట్టుతో మృణాల్ పండగ స్పెషల్ మృణాల్ ఠాకూర్

ఈ మధ్య కాలంలో అందం గురించి చేసిన వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తెలుగులో తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న కారణంగా మృణాల్ ఠాకూర్‌తో ఎక్కువ సినిమాలు చేసేందుకు తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. కానీ మృణాల్ మాత్రం ఎక్కువగా బాలీవుడ్ సినిమాల్లో నటించాలని అనుకుంటున్నట్లుగా ఉంది. అందుకే మృణాల్ ఠాకూర్ ఇప్పటి వరకు హిందీ సినిమాలతో బిగ్ బ్రేక్ దక్కకున్నా అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తూ ఉంది. ఇటీవల కూడా మృణాల్ హిందీ సినిమాతో వచ్చింది, రెండు మూడు హిందీ సినిమాలను ఆమె చేస్తూనే ఉంది. తెలుగులో చాలా అరుదుగా మాత్రమే ఈ సినిమాలు చేయడం ద్వారా విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ అందాల షో మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో అందం గురించి చేసిన వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. సినిమాలతో కంటే ఎక్కువగా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మృణాల్ ఠాకూర్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు సైతం ఎప్పటిలాగే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ ఏ ఫోటోలు షేర్ చేసినా తెగ వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. 15 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మృణాల్ ఠాకూర్ చీర కట్టు ఫోటోలను షేర్ చేసిన ప్రతి సారి లక్షల కొద్ది లైక్స్, అంతకు మించి కామెంట్స్, షేర్స్ దక్కుతూ ఉంటాయి. చీర కట్టులో మృణాల్ ఎప్పటికంటే దాదాపుగా డబుల్ అందంగా కనిపిస్తుంది అని చాలా మంది అంటూ ఉంటారు.చీర కట్టులో మృణాల్ ఠాకూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఈ ఫోటోలను షేర్ చేసి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ చీర కట్టు ఫోటోల్లో మృణాల్ చాలా అందంగా ఉంది. ఈ ఫోటోలతో పాటు ఇన్‌స్టాలో.. గణేష్ చతుర్థి ఎప్పుడూ నాకు ప్రత్యేకమైన పండుగ. ఇంట్లో ఎప్పుడూ సంతోషంను నింపే పండుగ. ఈ సంవత్సరం పార్వతి దేవికి, దైవిక స్త్రీత్వం, శక్తి గణేషుడి కృపతో మేము సంప్రదాయంగా మేము ఈ పండుగ జరుపుకుంటున్నాము. బంగారు రంగులతో కప్పబడిన గణేషుడి ఆశీర్వాదం దక్కడం చాలా సంతోషంగా ఉంది, అంతే కాకుండా ఆత్మ విశ్వాసం పెంచే విధంగా ఉందని మృణాల్ పోస్ట్ చేసింది. మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాగా వైరల్ అవుతోంది. నటిగానే కాకుండా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న విషయం తెల్సిందే. అడవి శేష్ డెకాయిట్‌లో.. ప్రస్తుతం తెలుగులో అడవి శేష్‌తో కలిసి డెకాయిట్ సినిమాను చేస్తున్న మృణాల్ ఠాకూర్ తమిళ్‌లో ఒక సినిమాను చేయనుంది. ఇప్పటికే ఈమె ఈ ఏడాది సన్నాఫ్ సర్దార్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా సైతం మృణాల్‌కి బాలీవుడ్‌లో బ్రేక్‌ను తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హిందీలో ఈమె ప్రస్తుతం రెండు మూడు సినిమాలు చేస్తోంది. ఇవి మాత్రమే కాకుండా అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న ఒక భారీ పాన్ ఇండియా మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ సినిమాలో హీరోయిన్‌గా దీపికా పదుకునే నటిస్తుండగా, మృణాల్‌ను ప్రత్యేకమైన పాత్రకు సంప్రదించారనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు అధికారికంగా ఆ సినిమాలోని పాత్ర గురించి ప్రకటన రాలేదు.

# ట్రెండింగ్ లోకి వచ్చిన ఖుష్బూ ఫ్యామిలీ పిక్.. విషయం తెలిస్తే షాక్ !



గత ఏడాది సెప్టెంబర్ లో తీసుకున్న ఫోటోని ఇప్పుడు సరిగ్గా ఏడాది తర్వాత వినాయక చవితి సందర్భంగా ఖుష్బూ షేర్ చేసిన ఫోటోను పక్కపక్కనే పెట్టి నెటిజన్లు షాక్ అవుతున్నారు. సామాన్య ప్రజలతో పోల్చుకుంటే సినీ సెలబ్రిటీలు పబ్లిక్ ఫిగర్స్ కాబట్టి వీరికి సంబంధించిన ఏ విషయమైనా సరే క్షణాల్లో వైరల్ అవుతూ ఉంటుంది. అందులో భాగంగానే ప్రముఖ సీనియర్ హీరోయిన్ ఖుష్బూ ఫ్యామిలీ కూడా ఇప్పుడు ట్రెండింగ్ లోకి వచ్చింది. ముఖ్యంగా వినాయక చవితి సందర్భంగా షేర్ చేసిన ఫ్యామిలీ పిక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి రావడమే కాకుండా ఈ ఫోటో చూసిన అభిమానులు, నెటిజన్స్ ఆశ్చర్యపోతూ.. పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. మరి ఖుష్బూ షేర్ చేసిన ఫ్యామిలీ పిక్ లో అంతగా ట్రెండింగ్ లోకి వచ్చేంత మేటర్ ఏముంది? అసలేం జరిగింది ? ఈమె ఫ్యామిలీ పిక్ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి ? అనే విషయం ఇప్పుడు చూద్దాం. ట్రెండింగ్ లో నిలిచిన ఖుష్బూ ఫ్యామిలీ పిక్.. తెలుగు, తమిళ్ చిత్రాలలో నటిస్తూ తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్న ప్రముఖ నటి ఖుష్బూ డైరెక్టర్ సుందర్. సి ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.. వివాహం అనంతరం వీరికి ఇద్దరు అమ్మాయిలు కూడా జన్మించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు పెళ్లీడుకు కూడా వచ్చారు. అంతా బాగానే ఉన్నా గతంలో ఖుష్బూ ఫ్యామిలీపై చాలామంది విమర్శలు గుప్పించారు. కారణం వారి అధిక బరువు. ముఖ్యంగా ఈ ఫ్యామిలీలో నలుగురు కూడా పోటీపడి మరీ బరువు పెరుగుతున్నారా? ఏంటి అంటూ చాలామంది వీరిపై ట్రోల్స్ చేశారు. ఇక ఈ ట్రోల్స్ పై స్పందించలేక ఇదే విషయాన్ని సీరియస్ గా తీసుకుంది ఖుష్బూ ఫ్యామిలీ. ఏడాది తిరిగేలోపే కుటుంబంలోని అందరూ తమ లుక్ మార్చేశారు.ఏడాదిలోనే ఫిట్నెస్ గోల్ రీచ్ అయిన ఖుష్బూ ఫ్యామిలీ.. గత ఏడాది సెప్టెంబర్ లో తీసుకున్న ఫోటోని ఇప్పుడు సరిగ్గా ఏడాది తర్వాత వినాయక చవితి సందర్భంగా ఖుష్బూ షేర్ చేసిన ఫోటోను పక్కపక్కనే పెట్టి నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఏడాదిలోనే ఇంత మార్పా అంటూ కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ నలుగురు కూడా చాలా సన్నగా మారిపోయి మరింత అందంగా కనిపిస్తున్నారు. ఈ ఫ్యామిలీ పిక్ ని చూసి ఫిట్నెస్ గోల్ కానీ పెట్టుకున్నారా ఏంటి? అంటూ కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఏడాదిలోనే నలుగురు కూడా ఒకేసారి బరువు తగ్గి అందరిని ఆశ్చర్యపరిచారు అని చెప్పవచ్చు. దీంతో ఖుష్బూ ఫ్యామిలీ ఫోటో కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచింది. ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధమవుతున్న ఖుష్బూ కూతుళ్లు.. ఖుష్బూ విషయానికి వస్తే.. గత కొన్నాళ్లు నటనకు దూరమైన ఈమె.. ఒకవైపు రాజకీయాలలో ఉంటూనే.. మరొకవైపు జబర్దస్త్ కామెడీ షోలలో జడ్జిగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ఈమె కూతుర్లు కూడా ఇండస్ట్రీలోకి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఇలా ఫిట్నెస్ పై దృష్టి పెట్టి సన్నబడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా సన్నబడడం అనేది.. కెరియర్ పై దృష్టి పెట్టడం అటు ఉంచితే.. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# మోగ్లీ గ్లింప్స్ రిలీజ్.. సుమా కొడుకు ఆకట్టుకున్నాడా?




ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల, ప్రముఖ యాంకర్ సుమ కనకాల దంపతుల తనయుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న రెండవ చిత్రం మోగ్లీ. ఇదివరకే బబుల్ గమ్ సినిమాతో ప్రేక్షకులను అలరించిన రోషన్ .. ఇప్పుడు మోగ్లీ అంటూ మరోసారి ఆడియన్స్ ముందుకు రాబోతున్నారు. 'కలర్ ఫోటో' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన డైరెక్టర్ సందీప్ రాజ్. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్ గా నటిస్తోంది. నాచురల్ స్టార్ నాని వాయిస్ ఓవర్ తో కూడిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.గ్లింప్స్ విషయానికి వస్తే.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుండీ రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ మొదలవగానే.. ఒక చెట్టుపై తేలు పాకుతున్నట్టు విజువల్ చూపించారు. నాని వాయిస్ ఓవర్ తో.. "ఒక చిన్న ప్రేమ కథ చెప్తా.. 2025.. టెక్నాలజీకి ఇంకా పూర్తిగా డెవలప్ అవ్వని రోజులు. అడవిలోకి వెళ్తే కనీసం ఫోన్ సిగ్నల్స్ కూడా వచ్చేవి కావు.. అలాంటి టైంలో ఒకడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడు. గ్యాంగ్స్టర్, స్మగ్లర్ కాదు పాతికేళ్లు కూడా నిండని ఒక ప్రేమికుడు. మన సిటీలో ఎలా బ్రతకాలో మనకు తెలిసిన దాంట్లో 50% కూడా వాడికి తెలియదు. కానీ అడవిలో ఎలా బ్రతకాలో మనకంటే 50 రెట్లు ఎక్కువ తెలుసు. ఎందుకు పరిగెత్తించాడనే కదా మీ అనుమానం..? " మరి తన బంగారు ప్రేమకథలో వేలు పెడితే కుట్టదా.. కొట్టదా" అంటూ నాని వాయిస్ ఓవర్ తో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ముఖ్యంగా ఈ గ్లింప్స్ కి నాని వాయిస్ హైలెట్గా నిలిచింది. పచ్చని చెట్ల మధ్య స్వచ్ఛమైన ప్రేమ కథను ఈ మోగ్లీ సినిమా ద్వారా దర్శకుడు సందీప్ రాజ్ మనకు చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ గ్లింప్స్ చూస్తుంటే రోషన్ కనకాల ఈసారి తన నటనతో ఆకట్టుకోబోతున్నాడని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటారు అనే విషయం తెలియాలి అంటే సినిమా విడుదల అయ్యేవరకు ఆగాల్సిందే.మోగ్లీ సినిమా విషయానికి వస్తే.. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ గురించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు అసలు మాటలు రావని సమాచారం. రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించి నిర్వహించిన ఈవెంట్ లో కూడా ఆమె ఏం మాట్లాడలేదు. రోషన్ దీని గురించి ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం ఆమె ఏమీ మాట్లాడలేదు.. దానికి కారణం తర్వాత చెప్తాము అంటూ కూడా తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఈ సినిమాలో ఆమె మాటలు రాని అమ్మాయి పాత్రలో నటిస్తోంది కాబోలు అంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే ఇన్ డైరెక్ట్ గా హీరోయిన్ పాత్ర రివీల్ చేశారు రోషన్ కనకాల.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com